



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 13 డిసెంబర్ 2025


# సర్పంచ్ ఎన్నికల్లో విలక్షణ తీర్పు

## ఓటర్ల నాడి అంతుచిక్కని ఫలితాలు

## నేతల అంచనాలు తలకిందులు




**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్‌లో బలమైన వర్గాలన్నీ పక్కకు ఒకే అభ్యర్థికి భారీ మెజార్టీ అనంతసాగర్‌లో ఒక్క ఓటుతో బీఆర్ఎస్ అభ్యర్థి సెన్సేషనల్ విజయం మారేపల్లిలో టీఆర్ఎస్ భారీ మెజార్టీ స్వతంత్రుడి ప్రభావం యువతలో చర్చనీయాంశం గొల్లపల్లిలో 20 ఏళ్ల 'సీనియర్ రాజకీయం'చెక్ యువనేతకు అవకాశం మునిదేవునిపల్లిలో వర్గ రాజకీయాలకు చెక్ మద్దతు మారిన వెంటనే ఫలితాలు కొండాపూర్‌లో కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన కాంగ్రెస్‌కు షాక్వల్ప తేడాతో టీఆర్ఎస్‌కు గెలుపు జడ్పీటీసీ అభ్యర్థి ఉన్న గ్రామంలోనే మరో ఎదురు దెబ్బ మల్లేపల్లిలో యువ కాంగ్రెస్ అభ్యర్థి సీనియర్ టీఆర్ఎస్ నేతలను ఓడించి విజయం గిర్మాపూర్‌లో 20 ఏళ్ల అనుభవ రాజకీయాలకు యువత సవాల్ %-% యువకుడే సర్పంచ్ తోగర్పల్లిలో కాంగ్రెస్ వన్‌సైడ్ గెలుపు స్థానిక సమీకరణాలకు బలం
కొ ం డా పూ ర్
మండలంలో జరిగిన

మిగతా 2 లో..

# జిల్లాలో రెండవ విడత ఎన్నికల ఏర్పాట్లు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**




.జిల్లాలో రెండో విడత అందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహిర్ ,మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు.పోలింగ్ తేదీ : 14.12.2025సమయంబీ ఉదయం 7.00గంటల నుండి మధ్యాహ్నం1.00 గంటవరకు ఎన్నికలు జరుగు మండలాలు. :10,గ్రామపంచాయతీలు. : 243,మొత్తం సర్పంచ్ స్థానాలు: 243, ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ స్థానాలు : 14 ఎన్నికలు జరుగనున్న సర్పంచ్ స్థానాలు.: 229 పోటీలో ఉన్న అభ్యర్థులు: 649,మొత్తం వార్డ్ స్థానాలు : 2164,నామినేషన్లు దాఖలు కాని వార్డుస్థానాలు.: 01,ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు స్థానాలు. : 222,ఎన్నికలు జరుగనున్న వార్డు స్థానాలు.:1941,పోటీలో ఉన్న అభ్యర్థులు : 4526,ఓ టర్లు మొత్తం: 2,99,746,పురుషులు : 1,47,985మహిళలు : 1,51,757 ఇతరులు : 04 జోన్లు.46 రూట్లు: 56, డిస్ట్రిబ్యూషన్ : 10 సెంటర్లుమైక్రో అబ్జర్వర్లు.: 10,వెబ్ క్యాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు : 436,ఓట్ల లెక్కింపు:14.12.2025,మధ్యాహ్నం 2 గం. నుంచి ప్రారంభం

# పంచాయతీ ఎన్నికల్లో హస్తం జోరు....

## గ్రామాల్లో కాంగ్రెస్ కు ప్రజాధరణ

## పంచాయతీ ఎన్నికల్లో హస్తం ఆధిపత్యం... అభ్యర్థుల నమ్మకమే ఆయుధం...


## హస్తం వైపు గ్రామాల మొగ్గు... పంచాయతీ ఎన్నికల్లో మారుమోగుతున్న నినాదాలు...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పంచాయతీ ఎన్నికలు మొదటి విడతలో పటాన్చెరువు మండలంలోని మూడు గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. నందిగామ క్యాసారం గ్రామాలలో బిఆర్ఎస్ కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్టుగా పోటాపోటీ నెలకొంది. హస్తం క్యాంపులో ఆనందం ఒక్కొక్క పంచాయతీలో భారీ మెజారిటీతో విజయం సాధించడం స్థానిక రాజకీయ సమీకరణాలు మార్చే అవకాశం గా భావిస్తున్నారు.

చివరికి భానూర్ నందిగామ క్యాసారం గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ దంకా మోగించారు. భాను గ్రామపంచాయతీ సర్పంచ్ గా తోకల శాంతయ్య 1006 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. నందిగామ గ్రామపంచాయతీ సర్పంచ్ గా విక్రమ్ గౌడ్ 252 ఓట్ల మెజారిటీతో టిఆర్ఎస్ పై ఘన విజయం సాధించారు. క్యాసారం పంచాయతీ సర్పంచ్ గా సంగీత 27 ఓట్లతో విజయం సాధించారు. పటాన్చెరువు మండల రాజకీయాల్లో కొత్త సెటిల్మెంట్ మొదలైంది మూడు కీలక గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి అనూహ్యంగా పెరిగిన ప్రజాభిమానం స్థానిక రాజకీయాలు హాట్ టాపిక్ గా మారింది. గ్రామస్తులు తెరవెనుక గాని బహిరంగంగా గాని ఈసారి హస్తం వైపు మొగ్గు అనే సందేశం స్పష్టంగా వినిపిస్తుంది.

గ్రామాల్లో కాంగ్రెస్ పెరుగుతున్న పట్టు తాజా పల్లెపూరు కార్యక్రమాలు నిధుల హామీలు స్థానిక సమస్యలకు వెంటనే స్పందించే నాయకత్వం ఈ మూడు కారణాల వల్ల ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజల్లో స్పష్టమైన అభిరుచి.. రోడ్లు కాలువలు పారిశ్రామిక ప్రాంత సమస్యలు ఉద్యోగాల .







మిగతా 2 లో..

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే సంజీవరెడ్డి

5 లో..

# దాడికి పాల్పడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి....

8 లో..

# కుటుంబ కలహాం.... హత్యకు దారి

3 లో..

# హెూంగార్డు పై చర్యలు తీసుకోవాలి....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూర్ గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడి చేసిన హెూంగార్డు బూర్గు భానుచందర్ పై చర్యలు తీసుకోవాలని మద్దూరు గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట రోజు మాదిరిగానే గ్రామపంచాయతీ సిబ్బంది భోజు బాలేష్ చెట్లకు నీళ్లు పడుతుండగా గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో ఉన్న చేర్యాల పోలీస్ స్టేషన్ లో పనిచేసే హెూంగార్డు బూరుగు భానుచందర్ అనే హెూంగార్డు తన కారును కడుక్కోవాలని బాలేష్ వద్దకు వచ్చి నల్లా పైపు ఇవ్వాలని అన్నారు. ఒక ఐదు నిమిషాల తర్వాత ఇస్తామని బదులు ఇవ్వడంతో కోపంతో ఊగిపోయిన హెూంగార్డు ఏమిరా బాగా మాట్లాడుతున్నావు అంటూ దుర్భాషలాడుతూ అతనిపై దాడి చేసినట్టు తెలిపారు. పక్కనే ఉన్న మరో సిబ్బంది ఆపేందుకు ప్రయత్నించగా అతనిపై కూడా హెూంగార్డు దాడి చేసినట్లు తెలిపారు. దీంతో బాలేష్ తోటి సిబ్బందితో కలిసి చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నిత్యం గ్రామానికి సేవలందిస్తున్న తమను గత కొన్నాళ్లుగా హెూంగార్డు వేధిస్తున్నాడని ఆరోపించారు. హెూంగార్డుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశయంతో వస్తున్న గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.....

## ఆడబిడ్డ పుడితే 5116 ఫిక్స్ డిపాజిట్

## ఆపద వస్తే 5000 రూ, ఆర్థిక సాయం

## ముద్దాపూర్ సర్పంచ్ అభ్యర్థి తూం శ్రీకాంత్....






**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్**

గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని మీ చల్లని దీవెనలతో సర్పంచ్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తూం శ్రీకాంత్ అన్నారు. కుకునూరుపల్లి మండలం ముద్దపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజల సమక్షంలో ఆయన మాట్లాడుతూ మా తండ్రి మాజీ జెడ్పిటిసి అంజిరెడ్డి ఆశయాలను సాకారం చేయడానికి సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను దీవించండి. ముద్దపూర్ గ్రామంలో ఆడబిడ్డ పుడితే 5116 రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి పత్రాలను తల్లిదండ్రులకు అందజేస్తా మరియు గ్రామంలో ఏ కుటుంబానికైనా ఆపద వస్తే 5000 రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు అందజేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తా,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పారదర్శకంగా అమలు అమలు చేస్తానన్నారు. బ్యాట్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# పంచాయతీ ఎన్నికల్లో హస్తం జోరు....

(మొదటి పేజీ తరువాయి..)

విషయంలో కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్ముతున్నట్లు స్థానిక నేతలు చెబుతున్నారు. గ్రామాల్లో జరిగిన చిన్న చిన్న సమావేశాలు కూడా భారీ జనసంచారనకు దారితీస్తుండటం, పార్టీ నాయకత్వం ఎంత పెరిగిందో అని చాకచక్యంగా చూపిస్తుందని తెలపచ్చని అన్నారు.

***ప్రతిపక్షాల్లో ఆందోళన...***

ఇటీవలి వరకు బలంగా ఉన్న ఇతర పార్టీలు ఇప్పుడు జాగ్రత్త పడాల్సిన పరిస్థితి ఏర్పడింది గ్రామ పెద్దలు యువత మహిళలు ఇవన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపటం రాజకీయ సమీకరణలు మార్చేలా ఉందని గ్రామస్తులలో చర్చలు మొదలయ్యాయి.

***రాబోయే ఎన్నికలకే సిగ్నల్...***

మూడు గ్రామాల్లో హస్తం అవా కనిపిస్తుండటం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్కు అదనపు శక్తి ఇవ్వనుంది ఈ ట్రెండు నియోజకవర్గానికి మొత్తానికి విస్తరించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గెలుపొందిన అభ్యర్థుల మాట్లాడుతూ... గ్రామస్తుల మద్దతు ప్రచార వ్యూహం విజయంలో కీలక పాత్ర పోషించిందని వారు తెలిపారు. ఊహలకు అతీతంగా నమోదైన ఈ ఫలితంతో స్థానిక రాజకీయ వాతావరణం లో కొత్త చర్చలు మొదలవుతున్నాయని గ్రామంలో చర్చలు కొనసాగుతున్నవి. ప్రారంభ రౌండ్ ల నుండి హస్తం గుర్తు అభ్యర్థులు ఆదిక్యం కొనసాగిస్తూ చివరి వరకు నిలబెట్టుకున్నాం అని తెలిపారు. హస్తం అభ్యర్థులను ఆశీర్వదించిన గ్రామ పెద్దలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు

# సర్పంచ్ ఎన్నికల్లో విలక్షణ తీర్పు

(మొదటి పేజీ తరువాయి..)

సర్పంచ్ ఎన్నికలు ఈసారి పూర్తి భిన్నంగా చోటుచేసుకున్నాయి. ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామస్థాయిలో ప్రభావం చూపుతున్న సీనియర్ నాయకులు, రాజకీయ ఉద్దండులు అంచనా వేసిన ప్రతి లెక్క తారుమారైంది. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారన్నది చివరి నిమిషం వరకు ఎవరికీ అర్థం కాలేదు. కొన్నిచోట్ల అభివృద్ధి చేసిన నాయకులను ఓటర్లు తిరస్కరించగా, మరికొన్ని గ్రామాల్లో సామాజిక సేవను పరిగణనలోకి తీసుకుని ఆశాజనకంగా గెలిపించారు.మల్కాపూర్లో రెండు వర్గాలు అభ్యర్థులను పెట్టినా, అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం నాయకత్వానికి పెద్ద షాక్. అనంతసాగర్లో ఒక్క ఓటు తేడా ఫలితాలను తారుమారు చేసి థ్రిల్లర్ను తలపించింది. మారేపల్లిలో టీఆర్ఎస్ ఘన విజయం సాధించినా, స్వతంత్ర అభ్యర్థి సాధించిన గణనీయ ఓట్ల సంఖ్య యువతలో కొత్త చర్చను రేపింది.గొల్లపల్లిలో 20 సంవత్సరాలుగా ఒకే వర్గం ఆధిపత్యం సాగుతున్న పరిస్థితిని యువ అభ్యర్థి ఛేదించడం విశేషం. మునిదేవునిపల్లిలో కాంగ్రెస్ మాజీ నేత మద్దతు టీఆర్ఎస్ అభ్యర్థికి కలిసి రావడం రాజకీయంగా ఆసక్తికర మలుపు.కొండాపూర్ ప్రధాన గ్రామంలో కాంగ్రెస్ ఎన్నో కోట్ల నిధులతో చేసిన అభివృద్ధిని పక్కన పెట్టి ఓటర్లు టీఆర్ఎస్ను ఎన్నుకోవడం . జడ్పీటీసీగా పోటీ చేయబోతున్న నాయకుడి గ్రామంలోనే టీఆర్ఎస్ సర్పంచ్ గెలవడం కాంగ్రెస్కు మరో పెద్ద ఎదురు దెబ్బ.మల్లేపల్లిలో యువ అభ్యర్థి సీనియర్ టీఆర్ఎస్ నేతలను ఢీకొని గెలవడం యువత రాజకీయ ఎదుగుదలకు మంచి సంకేతం. గిర్మాపూర్లో 15%-%20 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్న వర్గాలను ఓటర్లు పక్కన బెట్టి యువ అభ్యర్థికి అవకాశం ఇవ్వడం విశిష్టం. తోగర్పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి వన్సైడ్ విజయం సాధించడం స్థానిక సమీకరణాల ప్రభావాన్ని చూపించింది.

# కూకట్ పల్లి నుంచి తొలగించి శేర్ లింగంపల్లి జోన్లో కలపండి


**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం ను కూకట్పల్లి జోన్ లో నుంచి తొలగించి శేర్ లింగంపల్లి జోన్లో కలపాలని కోరుతూ బీరప్ప బస్తీకి చెందిన మహిళలు మాజీ వార్డు సభ్యురాలు శారద ఆధ్వర్యంలో అధికారులను కలిసి విన్నవించారు. శుక్రవారం డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ కిషన్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం బొల్లారం ను అత్యంత చెరువులోని శేరిలింగంపల్లి జోన్ లోనే కలిపేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం పునరాలోచన చేయాలన్నారు. ఇది అందరికీ ఆమోదదాయకంగా ఉంటుందన్నారు. ప్రజా ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని జోన్ మార్చాలన్నారు. కార్యక్రమంలో ఆర్వో నర్సింలు, బీరప్ప బస్తీ మహిళలు, పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని హుస్నాబాద్ ఏసిపి సదానందం సూచించారు. శుక్రవారం మద్దూరు మండల కేంద్రం తో పాటు గాగిల్లాపూర్, నరసయ్య పల్లి గ్రామాలలో పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఓటర్లను తలోభాలకు గురి చేసే విధంగా మద్యం డబ్బు పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడితే చట్టరీత్యా కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కు ఎంతో ప్రాధాన్యత ఉందని ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించకూడదని అన్నారు. అంతకుముందు ఎన్నికల నియమాలు పై ఏసీపీ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, మద్దూర్ చేర్యాల కొమురవెల్లి ఎస్ఐలు షేక్ మహబూబ్, మహేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ ను పరిశీలించిన డీఆర్డీఏ పీడి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోలింగ్ బూత్ ను మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ డిస్ట్రిక్ట్ ఇంచార్జి, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా శుక్రవారం పరిశీలించారు .ఎంపీడీవో మహబూబ్ అలీ, పంచాయతి కార్యదర్శి వి.చంద్రకళ కు తగు సూచనలు చేశారు. ఓటర్లకు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఐకేపీ ఏపీఎం వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఎస్టీపి ప్లాంట్ ఏర్పాటు....





## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి....

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలో నూతనంగా ప్రతిపాదించిన ఎస్టిపి ప్లాంటును ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఏర్పాటు చేయబోతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అమీన్పూర్ పరిధిలో 993 సర్వేనెంబర్ పరిధిలో ఎస్టిపి ప్లాంటు ఏర్పాటు కోసం నిర్దేశించిన స్థలాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమీన్పూర్ పరిధిలోని 993 సర్వే నంబర్ పరిధిలో పది ఎకరాలలో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేయటానికి గతంలో ప్రతిపాదనలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇదే సర్వే నంబర్లు 5 ఎకరాలు స్టేడియానికి పది ఎకరాలు నవోదయ విద్యాలయానికి సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్టిపి ప్లాంటును స్టేడియానికి కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారని దీని మూలంగా స్థానిక కాలనీ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానిక ప్రజాప్రతినిధులు తనకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. స్టేడియానికి కేటాయించిన స్థలంలో కాకుండా కాలనీలకు దూరంగా కేటాయించిన పది ఎకరాలలో నే ప్లాంట్ ఏర్పాటు చేయాలని సమందిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, తాసిల్దార్ వెంకటేష్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఉపేందర్ రెడ్డి, గోపాల్ ,యూనుస్, రాములు, జగదీష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

## ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని ఆశీర్వదించండి..!

## టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బేగరి ఈశ్వరమ్మ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని ఏనికే పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బేగరి ఈశ్వరమ్మ అన్నారు. మండల పరిధిలోని ఏనికేపల్లి గ్రామంలో భాగంగా ఎన్నికల ఇంటింటి ప్రచారంలో జోరుగా నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్ ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమైనవని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కోరారు గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు చూపడానికి నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని, చిన్న గ్రామాన్ని గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి, ప్రతి ఇంటికి తాగునీరు నిరంతరాయంగా అందాలి, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా వీధులు వెలుగులతో నిండాలి, ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పునాది ఆయన పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాలు, అవకాశాలు అవసరమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలని, వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆదరణ తప్పనిసరి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పారదర్శక పాలనను అందిస్తానని, గ్రామం మొత్తం శుభ్రత,శాంతి,సౌహార్దతతో నిండిపోయేలా ప్రతి చర్య తీసుకోవడానికి నేను కట్టుబడి ఉన్నానని, ఎన్కేపల్లి గ్రామం అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలంటే ప్రజల సహకారం,విశ్వాసం, ఆశీర్వాదం చాలా అవసరమని, నా సేవను అంగీకరించి నాకు మద్దతు ఇస్తే, ఈ గ్రామాన్ని ప్రతి ఒక్కరు గర్వపడే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా శక్తి, సమయం, కృషి అంతా వెచ్చిస్తానని అన్నారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనందరం కలిసి మన గ్రామన్ని అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలమని, మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి బేగరి ఈశ్వరమ్మ ను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# కుటుంబ కలహం హత్యకు దారి

## మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడ మంజీరా కాలనీలో నివాసం ఉంటున్నా చంద్రయ్య కుటుంబం, మూడు నెలలు గడుస్తున్న అమ్మ వాళ్ళ ఇంట్లోనే ఉంటావా అని గొడవకు దిగిన అల్లుడు కడమంచి రామకృష్ణ ,నిన్న రాత్రి మామ చంద్రయ్యతో ఘర్షణ పెట్టుకొని నీ అంతు చూస్తా అని మాటల తగాదా తీవ్రమవడంతో అగ్రహానికి లోనైనా అల్లుడు ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి అతి కిరాతకంగా విచక్షణ రైతంగ దాడి చేయడంతో రక్త గాయాలతో ఉన్న చంద్రాయను వెంటనే హాస్పిటల్ తరలియడంతో మృతుడు చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని తెలిపారు. మృతుని కూతురు కడమంచి లక్ష్మి ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని, సిఐ నరేష్ తెలిపారు.

# ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని ఆశీర్వదించండి

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అమిరున్నిసా బేగం నజీర్ పటేల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని మామిడి పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అమిరున్నిసా బేగం నజీర్ పటేల్ అన్నారు. మండల పరిధిలోని మామిడి పల్లి గ్రామంలో ఎన్నికల ఇంటింటి ప్రచారంలో జోరుగా నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్ ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమైనవని, ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు చూపడానికి నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని, మామిడి పల్లి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి, ప్రతి ఇంటికి తాగునీరు నిరంతరాయంగా అందాలి, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా వీధులు వెలుగులతో నిండాలి, ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పునాది ఆయన పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాలు, అవకాశాలు అవసరమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలని, వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆదరణ తప్పనిసరి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పారదర్శక పాలనను అందిస్తానని, గ్రామం మొత్తం శుభ్రత,శాంతి,సౌహార్దతతో నిండిపోయేలా ప్రతి చర్య తీసుకోవడానికి నేను కట్టుబడి ఉన్నానని, చిన్న చెల్మేడ గ్రామం అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలంటే ప్రజల సహకారం,విశ్వాసం, ఆశీర్వాదం చాలా అవసరమని, నా సేవను అంగీకరించి నాకు మద్దతు ఇస్తే, ఈ గ్రామాన్ని ప్రతి ఒక్కరు గర్వపడే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా శక్తి, సమయం, కృషి అంతా వెచ్చిస్తానని అన్నారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనందరం కలిసి మామిడి పల్లి గ్రామన్ని అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలమని, మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## హనుమాన్ నగర్‌లో ఊహించని రాజకీయం.

**సంగారెడ్డి మెజర్ న్యూస్.**

సంగారెడ్డి మండలంలోని దాసుగడ్డ,హనుమాన్ నగర్ గ్రామపంచాయతీలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా తలకిందులయ్యాయి. టీఆర్ఎస్ మద్దతుదారులు బలంగా ఉన్న గ్రామంగా ఎప్పటినుంచో చెప్పబడుతున్న హనుమాన్ నగర్ ఈసారి మాత్రం ఎన్నికల్లో కొత్త తీర్పునిచ్చింది.మొత్తం 9 వార్డుల్లో 8 స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకోగా, ఒక్కడైనా టీఆర్ఎస్ అభ్యర్థి గెలవలేని పరిస్థితి నెలకొంది. మిగతా ఒక వార్డు కూడా కాంగ్రెస్‌కి కాకుండా బీజేపీ ఖాతాలోకి వెళ్లడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.గ్రామంలో రాజకీయ జోరులు, వర్గపోరు, స్థానికంగా నెలకొన్న అసంతృప్తిమొత్తం ఊహించని ఫలితానికి దారి తీసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు."ఇంత పెద్ద మార్పు ఉంటుందని ఎవరూ ఊహించలేదు%ొ% హనుమాన్ నగర్‌లో పూర్తిగా వాతావరణం మారిపోయింది" అని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఈ ఫలితాలతో గ్రామంలో కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడనున్నాయి.

## ఫసల్వాదిలో ఊహించని రాజకీయ హైడ్రామా..

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి మండలంలోని ఫసల్వాది గ్రామం సాధారణంగా ప్రశాంత రాజకీయాలకు పేరొచ్చిన గ్రామం. కానీ ఈసారి సర్పంచ్ ఎన్నికల వేళ అక్కడ జరిగిన రాజకీయ పరిణామాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు బలమైన మద్దతుదారులు నువ్వా? నేనా? అన్నట్టుగా ఒకరినొకరు టక్కరించారు. వర్గాల సమీకరణలు, గోత్రపోటీలు, అనూహ్య మలుపులతో గ్రామ రాజకీయాలు వేడెక్కాయి.ఇద్దరూ తమదేనని నమ్మకంతో జెండా ఎగరేసిన ఈ పోటీలో చివరికి ఊహించని విధంగా హరిప్రసాద్ భారీ మెజార్టీతో ప్రత్యర్థిపై ఘన విజయం సాధించారు. ఈ ఫలితం గ్రామంలో పెద్ద చర్చకు దారితీసింది. గెలిచిన అభ్యర్థి విజయానికి వెనుక పొలిటికల్ గేమ్ పనిచేసిందని కొందరు అనుకోవడం, "ఎవరో కనిపించని చేయి దొర్లింది" అని మరికొందరు చెప్పుకోవడం రాజకీయ చర్చలకు మరింత రంగు అద్దింది.ఫసల్వాదిలో ఈ ఎన్నికలు మరోసారి నిరూపించాయిరాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ పూర్తిగా ఊహించలేరు%ొ%గెలుపు ఓటములు చాలా సార్లు ప్రజాభిప్రాయంతో పాటు అంతర్గత వ్యూహాలపైనా ఆధారపడతాయి.గ్రామం మొత్తం ఇప్పుడీ విజయంపై, దాని వెనుకున్న కథలపై గుసగుసలతో కిక్కిరిసిపోయింది.

# అభివృద్ధికి ఓటేయండి... ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..!

## ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిని..!
## పంచాయతీ ఎన్నికల ప్రచారంలో గోవర్ధన్ రెడ్డి



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం ప్రచారం ముగిసింది. గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్ ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమైనవని, కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు చూపడానికి నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని, రాయిపల్లి (డి) గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి, ప్రతి ఇంటికి తాగునీరు నిరంతరాయంగా వ్యవస్థ శుభ్రంగా వీధులు వెలుగులతో నిండాలి, ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పునాది ఆయన పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాలు, అవకాశాలు అవసరమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలని, వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆదరణ తప్పనిసరి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పారదర్శక పాలనను అందిస్తానని, గ్రామం మొత్తం శుభ్రత, శాంతి, సౌహార్దతతో నిండిపోయేలా ప్రతి చర్య తీసుకోవడానికి నేను కట్టుబడి ఉన్నానని, రాయిపల్లి (డి) గ్రామం అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలంటే ప్రజల సహకారం,విశ్వాసం, ఆశీర్వాదం చాలా అవసరమని, నా సేవను అంగీకరించి నాకు మద్దతు ఇస్తే, ఈ గ్రామాన్ని ప్రతి ఒక్కరు గర్వపడే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా శక్తి, సమయం, కృషి అంతా వెచ్చిస్తానని అన్నారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనందరం కలిసి రాయిపల్లి (డి) గ్రామన్ని అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలమని, మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పమని అన్నారు. మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గోవర్ధన్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉంగరం గుర్తుకు ఓటు వేసి

# ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని హుల్గేరా గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గొల్ల నర్సింలు కోరారు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా



పరిష్కారం, గ్రామాభివృద్ధి తదితర సమస్యలను దృష్టి సాధించి మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ పూర్తి సహకారంతో పూర్తిస్థాయిలో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి లక్ష్యంగా పని చేసే వ్యక్తిని గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా అశీర్వాదించాలని మండలంలోని హుల్గేరా గ్రామ సర్పంచ్ అభ్యర్థి గొల్ల నర్సింలు అన్నారు. ఈసందర్భం వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని, గ్రామస్థులు ఒక్క సారి ఆవకాశం కల్పించాలని కోరారు హుల్గేరా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అన్ని విధాలుగా మురికి కాల్వలు సీసీ రోడ్లు గ్రామానికి అవసరమైన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని అంతేకాకుండా రోడ్లు, వీది దీపాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మంచినీటి సమస్య తదితర సమస్యలను పరిష్కారం చేస్తానని తెలిపారు, గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపడుతానని తెలిపారు గ్రామస్థులు పెద్దలు, ప్రజలందరు తమకు ఒక సారి ఆవకాశం కల్పించి మీ యొక్క అమూల్యమైన ఉంగరం గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అశీర్వాదించాలని గ్రామస్థులను కోరారు. గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా పేరు తీసుకవస్తానని హమీచ్చారు

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలో

# అవగాహనా కార్యక్రమం.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**



యూనివర్శల్ హెల్త్ కవరేజ్ డే %-% 2025ను పురస్కరించుకొని శుక్రవారం నాడు సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూప్రతి వ్యక్తికి ఆర్థిక భారము లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా యూనివర్శల్ హెల్త్ కవరేజ్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, బీమా పథకాలు, ఎమర్జెన్సీ సేవల గురించి ప్రజలకు అవగాహన పెంచడం ముఖ్యమని వివరించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలు సమానంగా వైద్య సేవలు పొందేలా ప్రభుత్వ చర్యలపై చట్టపరమైన అవగాహన అవసరమని తెలిపారు. తల్లి-శిశు ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్యం, దివ్యాంగులకు ప్రత్యేక వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, చిన్న చిన్న వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అరోజ్యశ్రీ, ఉచిత పరీక్షలు, 104/1 8 వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ద్వారా పేద మరియు అర్హులైన రోగులకు చట్టపరమైన మార్గనిర్దేశం అందిస్తామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో సమానత్వం, రోగి గౌరవం, మరియు అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పరిపాలన సౌకర్యాల కోసం నాలుగు డివిజన్ల ఏర్పాటు అవసరం....

## ఉప కమిషనర్ కు వినతిపత్రం అందజేత... స్థానిక బిజెపి నాయకుల ధర్నా...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ లో ఏర్పాటు చేసిన డివిజన్లో అమీన్పూర్ స్వరూపాన్ని దెబ్బతీయడంతో పాటు ప్రజలను ఇబ్బంది గురిచేసే విధంగా ఉన్నాయని శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆడేల్లి రవీందర్ మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభా విస్తరిస్తున్న అభివృద్ధి కారణంగా మొత్తం నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు పరిపాలన సౌకర్యాలు త్వరగా అందేలా డివిజన్లో విభజన అవసరమని పేర్కొన్నారు. బీరంగూడ పరిధిలోని సమస్యలు అధికమవుతున్నాయి అన్న కారణంతో ప్రత్యేక డివిజన్ అత్యవసరమని ఆయన తెలిపారు. అమీన్పూర్ గ్రామాన్ని ముక్కలుగా చేసి కొన్నింటిని దీప్తి శ్రీనగర్ మరియు డీకే ఎంక్లేవ్ సుల్తాన్పూర్ లో కలిపారని తక్షణమే తప్పుడు డివిజన్ ఏర్పాటు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పటాన్చెరు డివిజన్ కలిపి జోనల్ కార్యాలయం అమీన్పూర్ లో ఏర్పాటు చేయాలని అన్నారు. లేనిపక్షంలో ధర్నాలు రాస్తారోకలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, అనిల్ చారి, రమేష్ రెడ్డి, గోపాల్ ,లక్ష్మయ్య, రఘు పటేల్, అనిల్, సుమన్, శ్రావణ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఆశీర్వాదించండి సేవకునిగా పనిచేస్తా..

### చింతల్ గట్టు గ్రామ సర్పంచ్ అభ్యర్థి విద్యా సాగర్

**జహీరాబాద్, సూర్య మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కోహీర్ మండల పరిధిలోని చింతల్ గట్టు గ్రామంలో చివరి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విద్యా సాగర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎ. చంద్రశేఖర్ సహకారంతో గ్రామానికి సేవకురాలిగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి గత రెండు సంవత్సరాల పాలనలో అభివృద్ధి చేశారని ప్రజలకు వివరించారు. మంత్రి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, తమకు సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండ నెరవేరుస్తానని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం ... ప్రజా పాలన ప్రభుత్వమని తెలిపారు. తమ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి తీర్చిదిద్దుతానన్నారు. అందుకు కాంగ్రెస్ తరుపున తాను పోటీలో ఉన్నానని, తెలిపారు. అందుకని మీ యొక్క అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్థులను కోరారు.



## గ్రామానికి సేవకునిగా పనిచేస్తా..!

### చిన్న చెల్మేడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాయత్రి రుద్ర కృష్ణ

**జహీరాబాద్, సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మునిపల్లి మండల పరిధిలోని చిన్న చెల్మేడ గ్రామంలో చివరి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గాయత్రి రుద్ర కృష్ణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని, స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహా సహకారంతో గ్రామానికి సేవకురాలిగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి గత రెండు సంవత్సరాల పాలనలో అభివృద్ధి చేశారని ప్రజలకు వివరించారు. మంత్రి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, తమకు సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండ నెరవేరుస్తానని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వం ... ప్రజా పాలన ప్రభుత్వమని తెలిపారు. తమ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి తీర్చిదిద్దుతానన్నారు. అందుకు కాంగ్రెస్ తరుపున తాను పోటీలో ఉన్నానని, తెలిపారు. అందుకని మీ యొక్క అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్థులను కోరారు. %ఎ



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని 14వ వార్డు మరియు 15వ వార్డు కి చెందిన షరీఫ జైనబ్ మరియు తబస్సున్ బేగం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో శుక్రవారం పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ



ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు, ప్రభుత్వాధికారులు మరియు హౌసింగ్ అధికారులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మైనారిటీ ముఖ్య నాయకులు, పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సేఫ్టీ లోపాలు వెలుగులోకి... ఐరన్ పరిశ్రమలో కార్మికుడు దుర్మరణం...

### ఐరన్ యూనిట్ దుర్ఘటన కుటుంబంలో వెలుగు చెందిన విషాదం...

### నిత్యం రెండు షిఫ్ట్ లతో ఇబ్బందులకు గురవుతున్నాం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ మండల పరిధిలోని గండిగూడెం చైతన్య ఐరన్ కంపెనీలో రాజు అనే కార్మికుడు మృతి చెందాడు. పారిశ్రామిక వాడలో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నావి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ఆఫీసులకే పరిమితం కావడంతో అమాయక కార్మికులను పొట్టన పెట్టుకుంటున్న పరిశ్రమల యాజమాన్యం, సేఫ్టీ పరికరాలు సరైన విధంగా అందించకపోవడమే కారణమని సహచరులు ఆరోపిస్తున్నారు. తోటి కార్మికుల వివరణ కోరగా... ఐరన్ పరిశ్రమలో హార్డ్ వర్క్ ఉండడంతో ఒకే షిఫ్ట్ ఏర్పాటు చేయండి సార్ అని వేడుకుంటున్న తోటి కార్మికులు, నిత్యం రెండు మూడు షిఫ్టులు చేయిస్తుండడంతో నరకయాతన పడుతున్నమని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భగభగ మండే రాడు గ్లౌజులు వేసుకుని చేతులతోని పట్టుకోవాలంటే భయమేస్తుంది అని కన్నీరు పెట్టుకున్న కార్మికులు, ఇప్పటికైనా తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి చనిపోయిన రాజు అనే కార్మికునికి న్యాయం చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈఎస్ఐ పిఎఫ్ అనే సౌకర్యాలు ఏర్పాటు చేయించి కార్మికుల కష్టాలను గుర్తించాలని వేడుకున్న కార్మికులు,

## గ్రామానికి సేవకులుగా పనిచేస్తాం అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**రాయికోడ్,సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని నాగన్ పల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రచారం జోరుగా సాగుతోంది ఈసందర్భంగా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పట్లోల్ల నవనీత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా గ్రామానికి సేవకులుగా పనిచేస్తాం అని తెలిపారు తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో మరియు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులే సర్పంచ్ ఎన్నికల్లో తనను గెలిపిస్తాయన్నారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీ లు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. అందుకు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి తీర్చిదిద్దుతానన్నారు. అందుకు టీఆర్ఎస్ తరుపున తాను పోటీలో ఉన్నానని, తెలిపారు అందుకని యొక్క అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఆర్టీసీలో కార్మికులపై ఆగని అధికారుల వేధింపులు

- హైదరాబాద్ సిటీ రీజియన్‌లో ఇన్ ఫ్రా పేరుతో కార్మికులు పడుతున్న ఇబ్బందులను వెంటనే ఆపాలి
- ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలి
- లేనిచో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్ష చేపడతాం
- ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజా రవాణా వ్యవస్థలో రోజురోజుకీ కార్మికులపై అధికారుల వేధింపులు పెరుగుతున్నాయని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంటే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమై కుటుంబాలు బాగుపడతాయని ఆశించిన కార్మికులకు గత ప్రభుత్వం చూపిన వివక్షతో కలలు కలలుగానే మిగిలాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పొందుపరిచిన ఎన్నికల మేనిఫెస్టోలో మరో మారు కార్మికుల ఆశలు చిగురుస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు నిరంతర కృషి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్ళు పూర్తయిన సమస్యల పరిష్కారంలో ఆశ నిరాశగానే మిగిలిందన్నారు. శుక్రవారం కాచిగూడ డిపో చేంజ్ అవర్ పాయింట్ వద్ద ఐ ఎన్ ఎఫ్ ఆర్ ఏ ( ఇన్ ఫ్రా)ఈ పేరుతో కార్మికులు పడుతున్న ఇబ్బందులను కె.రాజి రెడ్డి ప్రధాన కార్యదర్శి,డ ఆర్.కిషన్ గౌడ్,కుఫిన్,పర్వతాలు,శంకర్ లు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి డ్యూటీ దిగిన తర్వాత కండక్టర్ లతో ఎస్ ఆర్ లో ఎం.హెచ్.ఎల్ కలెక్షన్ అందులో నుండి ఐ ఎన్ ఎఫ్ ఆర్ ఏ డబ్బులు తీసివేసిన తర్వాత ఎంహెచ్ఎల్ ఈ పీకే కె మరియు నెట్ కలెక్షన్ దానిలో నుండి డిజిటల్ ద్వార వచ్చిన డబ్బులు మరియు టి ఏ వై ఎల్ డబ్బులు తీసివేసిన తర్వాత వచ్చిన ఫేర్ డబ్బుల నుండి ఇన్ ఫ్రా డబ్బులు తీసివేసిన తర్వాత నెట్ క్యాష్ ఈ పీకే వేయాలి. ఈ పీకేనెట్ డబ్బుల యూపీఐ డబ్బులు . ఇంత చేసిన తర్వాత ఎవరైనా సూపర్ వైజర్ ఎస్.ఆర్ లో సంతకం పెడితేనే క్యాష్ తీసుకుంటారు.127 రూట్,222 రూట్ , లో రాత్రీ 8:00 గంటలకు రావాల్సిన బస్సులు డిపోకు 4:00గంటలు లేటుగా మధ్యరాత్రి 00:00 గంటల రావడం జరుగుతుంది ఇంత ఆలస్యంగా మద్య రాత్రీ తర్వాత డిపోకు వచ్చిన వారు సర్వీస్ షెడ్యూలింగ్ ఇన్కమింగ్ టైం, డిపోకు వచ్చిన ఇన్ కమింగ్ టైం, ,మహీళా ఎర్నింగ్ మరియు మహీళా ఎర్నింగ్ నుండి ఇన్ ఫ్రా తీసివేసిన తర్వాత మహీళా ఈ పీకే ఫేర్ పేయిడ్ డబ్బుల నుండి డిజిటల్ డబ్బులు మరియు టి ఏ వై ఎల్ డబ్బలు తీసి వేసిన తర్వాత ఫేర్ పేయింగ్ ఈ పీకే మరియు టోటల్ ఈ పీకే మొత్తం లెక్కలు వేయాలి.ఆ తర్వాత తక్కువ ఈ పీకే రావడానికి కారణాలు తెలియ చేస్తూ రిమార్క్స్ బుక్ లో కౌన్సెలింగ్ వ్రాయాలి. ఇచ్చిన రన్నింగ్ టైం సరిపోక ట్రాఫిక్ జామ్ లో సిగ్నల్స్ మద్య డ్యూటీ చేయడమే చాలా కష్టం.డ్యూటీ చేసి డిపోకు గంటలు గంటలు ఆలస్యంగా రావడం జరుగుతుంది.అంత కష్ట పడి డిపోకు వచ్చిన తర్వాత సంస్థకు ఎలాంటి ప్రయోజనం లేకున్నను ఈ విధంగా ఇన్ఫ్రా పేరుతో కార్మికులపై అదనపు పనిభారం మోపడాన్ని, వేదించటాన్ని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. యాజమాన్యానికి అవసరమైన సమాచారం గురించి టిమ్ మిషన్‌లి లో ప్రోగ్రాం తయారు చేసుకోవాలి, కార్మికుల పై ఇన్ఫ్రా వేధింపులు ఆపాలని కె.రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరణ చేయనిచో రాబోవు కాలంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయుసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన నిరవధిక నిరహార దీక్షలో కాచిగూడ డిపో నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పెట్టుబడులకు అవకాశం కల్పించిన ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2047 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ను రూ.580 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సహకరించిన ప్రభుత్వ పెద్దలకు కాన్ఫిడరేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఇండస్ట్రియల్ అసోసియేషన్ చైర్మన్ పుట్టపాగ శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో యునైటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్ పుల్లెద్దుల సోమశేఖర్, ఎమర్జింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ స్టార్ట్ అప్స్ చైర్మన్ కొమరబత్తిని వెంకట్ లతో కలిసి ఆయన మాట్లాడారు. తమ సంస్థ 25 రంగాలలో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లుగా అన్నారు. ఫార్మా, ఫుడ్, వెజిటేబుల్ ,ఫ్రూట్ , మీట్ ప్రాసెసింగ్, రూరల్ వేర్ హౌసెస్, కోల్డ్ స్టోరేజ్స్ వంటి విభాగాలలో పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. గడిచిన రోజులలో సౌత్ కొరియా గవర్నర్ తో సైతం ఈ రంగాలలో పెట్టుబడులపై చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రితో తాము వ్యాపార ఒప్పందం చేసుకున్నట్లుగా తెలిపారు. తమ ఎం ఓ యు మేరకు తమ సంస్థలకు రావాల్సిన రాయితీలను పొందేందుకు ప్రభుత్వాన్ని మరోసారి కలవనున్నట్లు తెలిపారు. ఈ ఎం ఓ యూ కు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కృష్ణారావు, పరిశ్రమల డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శశాంక్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ శక్తులతో పాటు తమకు పెట్టుబడులలో భాగస్వామ్యం కల్పించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చిరునవ్వు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం: మాజీ కార్పొరేటర్ బాబు రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో చిరు నీలం, ఆశా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద కార్యక్రమానికి హాజరై 60మందికి సిబ్బంది కి భోజన 30 మంది పారిశుధ్య కార్మికులకు చీరలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు రావు మాట్లాడుతూ మనం సంపాదించిన దాంట్లో కొంత సేవా కార్యక్రమలకు తమవంతు సహాయం అందించాలనే గొప్ప విషయం అని అన్నారు. పేదలకు సేవ చేసేందుకు సంకల్పంతో ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చిరు నీలంను ఆదర్శంగా తీసుకొని యువకులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ వార్డ్ అధికారి ఏఎంసీ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ ,సుశీల్, వెంకటేష్, భాస్కర్,యువ న్యాయవాది నవీన్ కుమార్, జిహెచ్ఎంసి నాయకులు పోచయ్య, రమేష్, క్రిష్ణ, నర్సింహా, పవన్, ఫణిపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేది క్రీడలే!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగే విధంగా తీ ర్చిదిద్దాలని 41 వ, నేషనల్ సీనియర్, కర్యుగి,,14వ, నేషనల్ సీనియర్,పూంసస్,తైక్వాండో చాంపియన్ షిప్ తెలంగాణ తైక్వాండో ,అసోసియేషన్ ఈ కార్యక్రమంలో,ముఖ్య అతిథులు పాల్గొన్న, బిజెపి తెలంగాణ,రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ,, మాజీ ఎంపీ, బూర నర్సయ్య గౌడ్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్, జితేందర్ రెడ్డి, అధ్యక్షులు,అన్నారు. తైక్వాండో నేషనల్ లెవెల్ ,12,13,14, న,2025 పోటీలు గచ్చిబౌలి,ఇండోర్ స్టేడియం శుక్రవారం,జరిగాయి. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. అనంతరం,, తెలంగాణ,రాష్ట్ర అధ్యక్షులు , రామచంద్ర రావు ,మాట్లాడుతూ పిల్లల్లో వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 10000,మంది పాల్గొనగా విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఆర్గనైజర్ అధ్యక్షులు ,డి,సతీష్ గౌడ్ , జనరల్ సెక్రటరీ, ఏ,ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్,,బాబులాల్, తదితరులు పాల్గొన్నారు

## మహేష్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికైన గోవింద్ రాఠిని సత్కరించిన రిథేష్ జాగిర్దార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఏ.పి.మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికల్లో డైరెక్టర్‌గా ఎన్నికైన గోవింద్‌రాఠిని శుక్రవారం ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి రిథేష్ జాగిర్దార్ ప్రత్యేకంగా గోవింద్‌రాఠినికల్సి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి,శుభకాంక్షలు తెలియజేశారు. గోవింద్‌రాఠినికల్సి సత్కరించిన వారిలో కచ్ దశ ఓస్వాల్ సమాజ్ అధ్యక్షులు లహర్‌చంద్ లోడయా,భరత్ షాలుకూడ ఉన్నారు.

## దేశానికి సొంత అభివృద్ధి మార్గం ఉండాలి



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : భారతదేశం తన అభివృద్ధి మార్గాన్ని తానే నిర్ణయించుకోవాలని, బాహ్య ఒత్తిళ్లకు లోబడకుండా దేశ ప్రయోజనాలే ప్రధానంగా తీసుకోవాలని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ స్పష్టం చేశారు. పెరుగుతున్న ప్రపంచ స్వీయ సంరక్షణ ధోరణులు, విచ్ఛిన్నమవుతున్న అంతర్జాతీయ కూటముల నేపథ్యంలో తన భవిష్యత్తు కోసం స్వంత మార్గాన్ని రూపొందించుకోవాల్సి ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఐఐటీ ఐఎస్ఎం ధన్‌బాద్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రసంగించిన ఆయన 21వ శతాబ్దంలో ఒక దేశ స్వావలంబన దాని సహజ వనరులు, ఇంధన వ్యవస్థలు, సాంకేతిక సామర్థ్యాలపై ఆధారపడుతుందని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థ స్థాపన అప్పటి జాతీయ దూరదృష్టికి నిదర్శనమని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనలోనే, మైనింగ్, భూగర్భ శాస్త్రాల్లో భారత్‌కు కీలక సామర్థ్యాలు పెంపొందించాలి అని భారత జాతీయ కాంగ్రెస్ సూచించిందని ఆయన అన్నారు.

# హస్తినాపురం డివిజన్ విభజన అస్తవ్యస్థం

**-భైరమల్ గూడా డివిజన్ ప్రతిపాదనతో ప్రజా సమస్యలు తలెత్తుతాయి -భైరామల్ గూడా డివిజన్ పరిధిలో హస్తినాపురం ప్రాంతమే ప్రధాన కేంద్రం - ప్రజల చిరునామా మొత్తం హస్తినాపురంతోనే ముడిపడి ఉంది - డివిజన్ మార్పుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ జిహెచ్ఎంసి కమిషనర్‌కు లేఖ అందజేసిన బిజెపి నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ ను ఏ ప్రాతిపదికన విభజించారో అధికారులు ప్రజలకు నివృత్తి చేయాలని, భైరామలగూడ డివిజన్ మరియు హస్తినాపురం డివిజన్ పేర్లను స్థానిక కాలనీల గుర్తింపుకు అనుగుణంగా మార్చవలసిన అవసరం ఉందని హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ అభిప్రాయ వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రజాభిప్రాయం సేకరించి జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

మా స్థానిక కాలనీల ప్రజల అభ్యంతరాలు, సూచనలు, ప్రాంతీయ పరిస్థితులను పరిశీలించిన అనంతరం, ప్రస్తుత భైరామలగూడ డివిజన్ పేరు ఈ ప్రాంతపు నిజమైన భౌగోళిక, సామాజిక, చారిత్రక స్వరూపాలకు ఏమాత్రం కచ్చితంగా లేదని అన్నారు. ప్రధానంగా పేరు మార్పు అవసరానికి ప్రధాన కారణాలు భైరామలగూడ డివిజన్ పరిధిలో హస్తినాపురం ప్రాంతమే ప్రధాన కేంద్రం. ఈ డివిజన్‌లో ఉన్న కాలనీలు హస్తినాపురం కాలనీ,హస్తినాపురం నార్త్,హస్తినాపురం సౌత్,హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్, హస్తినాపురం సెంట్రల్,హస్తినాపురం సిగ్నల్
మొదలైనవి. ఈ ప్రాంత ప్రజల గుర్తింపు, చిరునామా, ప్రాంతీయ గుర్తింపులు మొత్తం "హస్తినాపురం" పేరుతోనే అనుసంధానమై ఉన్నాయి.
"భైరామలగూడ" అనే ప్రాంతం ప్రస్తుత డివిజన్ హద్దులలో పొందుపరచబడలేదు. అందువల్ల డివిజన్‌కి ఆ పేరు ఉండటం ప్రాంతీయ వాస్తవాలకు విరుద్ధం. ప్రస్తుత "హస్తినాపురం డివిజన్" అనే పేరు కూడా అక్కడి కాలనీల ప్రస్తుత గెజిటెడ్ కేటాయింపులకు సరిపోవడం లేదు.
ప్రభుత్వ సేవల సమన్వయం, ప్రజలకు సులభంగా గుర్తించే విధంగా ప్రాంతీయ గుర్తింపులు, భౌగోళిక, విషయాలపై
స్థానిక బీజేపీ విభాగం మరియు కాలనీల ప్రజలు ఈ మార్పును ఏకగ్రీవంగా సమర్థిస్తున్నారు.
ప్రస్తుత డివిజన్ మార్పు పేరును.....
ప్రస్తుత భైరామలగూడ డివిజన్ పేరును "హస్తినాపురం డివిజన్" లేదా "హస్తినాపురం నార్త్ డివిజన్" గా మార్చవలసిందిగా మనవి.
ప్రస్తుత హస్తినాపురం డివిజన్ పేరును, ఆ ప్రాంతానికి అనుగుణంగా "అగ్రికల్చర్ కాలనీ డివిజన్" లేదా "టీచర్స్ కాలనీ డివిజన్" లేదా "హస్తినాపురం సౌత్ డివిజన్" గా మార్చవలసిందిగా ప్రార్థిస్తూ కూలంకషంగా లేఖలో పొందుపరిచారు.
ఈ మార్పులను అధికారిక గెజిట్‌లో మరియు జిహెచ్ఎంసి రికార్డుల్లో నమోదు చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాము.స్థానిక కాలనీ ప్రజల అభిప్రాయాలను, బిజెపి విభాగం సూచనలను గౌరవించి, ఈ పేరు మార్పు చర్యలను త్వరితగతిన చేపడతారని ఆశిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# హిమాలయ బేబీకేర్ ఎస్ఓఎంఐ ఆధ్వర్యంలో 'హెల్తీ బేబీ కాంటెస్ట్'



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శిశు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు హిమాలయ బేబీకేర్, ఇండియన్ మిడ్‌వైవ్స్ సొసైటీ (ఎస్ఓఎంఐ) సంయుక్తంగా మేడ్చల్ జిల్లా నరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'హెల్తీ బేబీ కాంటెస్ట్' నిర్వహించింది. నవజాత శిశువులు, చిన్నారుల పెరుగుదలతో పాటు తల్లుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలపై వైద్య నిపుణులు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి 65 మందికి పైగా తల్లులు, వారి శిశువులు, 20 మంది గర్భిణులు హాజరయ్యారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభనా భండారి, పీడియాట్రిషన్లు శిశువుల ఎత్తు, బరువు, చురుకుదనం వంటి సూచికలను పరీక్షించి ఫలితాలు ప్రకటించారు. ఈ పోటీలో సమన్వేయ మొదటి స్థానంలో, నియాన్షిక రెండో స్థానంలో, కార్తికేయ మూడో స్థానంలో నిలిచారు. విజేతలకు హిమాలయ బేబీకేర్ ప్రత్యేక గిఫ్ట్ ప్యాక్‌లు అందించగా, ప్రతి శిశువు పాల్గొన్నందుకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌తో పాటు టెడీ బేర్, శాంపిల్ ప్యాక్‌లను అందజేశారు. ఇండియన్ మిడ్‌వైవ్స్ సొసైటీ నిపుణులు తల్లులకు శిశు పోషణ, పరిశుభ్రత, టీకాల ప్రాముఖ్యత, తల్లిపాల ప్రయోజనాలు, ప్రసవానంతర సంరక్షణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 1,500 పైగా 'హెల్తీ బేబీ కాంటెస్టులు' నిర్వహించిన హిమాలయ బేబీకేర్, వచ్చే ఏడాది 2,000కు పైగా పోటీలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ స్థాయిలో పిల్లల శ్రేయస్సును పెంపొందించాలన్న తమ నిబద్ధతకు ఇది నిదర్శనమని సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ చక్రవర్తి ఎన్వీ మాట్లాడుతూ ప్రతి శిశువు ఆరోగ్యంగా జీవితం ప్రారంభించేందుకు సహకరించడమే తమ లక్ష్యమని చెప్పారు. తల్లుల సంరక్షణ ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వాములుగా నిలవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఎస్ఓఎంఐతో భాగస్వామ్యం శిశు అభివృద్ధికి బలమైన ఆధారం అవుతుందని, హెల్తీ బేబీ కాంటెస్ట్‌ల ద్వారా తల్లిదండ్రులకు సరైన జ్ఞానం, నమ్మకాన్ని పెంపొందించడమే తమ ఉద్దేశమని తెలిపారు. శిశువు జీవితంలో మొదటి సంవత్సరాలు అత్యంత కీలకమని, ఆ దశలో శాస్త్రీయమైన సంరక్షణ పద్ధతులు అనుసరించడం ఎంతో అవసరమని చక్రవర్తి అన్నారు.

# విఐకి ప్రతి ఐదుగురిలో ఒకరు 'నిష్క్రియం'

**- ఐఐఫీఎల్ నివేదికలో షాకింగ్ వివరాలు - ట్రాయ్ డేటా విశ్లేషణ : చందాదారుల సంఖ్య కాగితంపై మాత్రమే - క్రియాశీల వినియోగదారుల బేస్ అత్యల్పం**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతీయ టెలికాం రంగంలో వోడాఫోన్ ఐడియా ఎదుర్కొంటున్న కీలకమైన సమస్యను ఐఐఫీఎల్ క్యాపిటల్ నివేదిక వెల్లడించింది. విఐ కి ఉన్న మొత్తం చందాదారులలో ఐదుగురిలో ఒకరు (20% పైగా) వాస్తవానికి నిష్క్రియంగా ఉన్నారని, ఇది కంపెనీ ప్రకటించిన సంఖ్యలకు, వాస్తవ క్రియాశీల వినియోగదారుల సంఖ్యకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని సూచిస్తోందని నివేదిక పేర్కొంది.

కాగితంపై మాత్రమే 20% సబ్‌స్క్రైబర్లు

ఐఐఫీఎల్ క్యాపిటల్ నివేదిక యొక్క అంతర్లీన నిర్మాణ బలహీనతను హైలైట్ చేసింది. విఐ నివేదించిన చందాదారులు: జూన్-సెప్టెంబర్ త్రైమాసికంలో విఐ 197.2 మిలియన్ల చందాదారులను నివేదించింది. నిజమైన క్రియాశీల వినియోగదారులు: అయితే, ఇతర పారామీటర్లను పరిగణనలోకి తీసుకుంటే, కేవలం 154.7 మిలియన్ల మంది మాత్రమే క్రియాశీల వినియోగదారులు ఉన్నారని ఐఐఫీఎల్ అంచనా వేసింది. 4జి బేస్: ఈ సంఖ్యలోంచి 2 జీ వినియోగదారులను తొలగిస్తే, క్రియాశీల 4%+% చందాదారుల బేస్ మరింత పడిపోయి, విఐ యొక్క అత్యల్ప మరియు పెళుసుగా ఉన్న అధిక-విలువ గల వినియోగదారుల బేస్‌ను బహిర్గతం చేస్తుంది.

అతిపెద్ద బలహీనత: వాయిస్ వినియోగం

వాయిస్ వినియోగం వి ఐ యొక్క బలహీనమైన లింక్‌ను బహిర్గతం చేస్తోంది. ట్రాయ్ యొక్క అక్టోబర్ వినియోగ డేటా ప్రకారం, వి ఐ కస్టమర్లు తమ నెట్‌వర్క్‌తో ఎంత తక్కువగా నిమగ్నమై ఉన్నారో తెలుస్తోంది:భారతదేశం ఇంకా ప్రపంచంలోనే అతిపెద్ద వాయిస్ మార్కెట్‌గా ఉన్నందున, తక్కువ వాయిస్ ఎంగేజ్‌మెంట్ వి ఐ కి కీలకమైన దుర్బలత్వం.

అక్టోబర్‌లో 2.08 మిలియన్ల మంది చందాదారులను కోల్పోయిన వి ఐ

ట్రాయ్ యొక్క అక్టోబర్ నివేదిక ప్రకారం, టెలికాం మార్కెట్ రెండు వ్యతిరేక దిశల్లో పయనించింది: కంపెనీ అక్టోబర్ నెలలో మార్పు రిలయన్స్ జియో 2.7 మిలియన్ల 4%+/5+% యూజర్లను జోడించింది. భారతి ఎయిర్‌టెల్ 2 మిలియన్ల యూజర్లను జోడించింది వోడాఫోన్ ఐడియా 2,083,618 చందాదారులను కోల్పోయింది క్రియాశీల చందాదారుల పరంగా చూస్తే, ఈ వ్యత్యాసం మరింత స్పష్టంగా ఉంది: జియో 3.9 మిలియన్లు, ఎయిర్‌టెల్ 2.8 మిలియన్లు జోడించగా, %ఎఐ% 0.4 మిలియన్ల క్రియాశీల చందాదారులను కోల్పోయింది.

## తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మూసాపేటలోని పంచశీల స్కూల్లో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు న్యూట్రిషన్ గురించి డెంటల్ పై అవగాహన కల్పించి డెంటల్ పరీక్షలు నిర్వహించారు. అమెరికాన్స్ పేరుక నరసింహ, రామకృష్ణ అల్వకొండ ల సహకారంతో డెంటల్ కిట్ ను కూడా విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసి, కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న పుట్టిన గడ్డకు ఏదైనా సేవ చేయాలని, ఈ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం అడ్వైజర్ కౌన్సిల్ చైర్మన్ విజయ్ పాల్ రెడ్డి, కో చైర్మన్ మోహన్ రెడ్డి పట్లోళ్ల, అధ్యక్షులు నవీన్ రెడ్డి మలిపెద్ది, సేవా డేస్ కోఆర్డినేటర్ విశ్వ కంది, ఇంటర్నేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ జ్యోతి రెడ్డి దులిపాల, మెంబర్స్ రమా, వనమ్మా, రఘు ఆలుగుబెల్లి, ప్రవీణ్ చింత, వెంకట్ జంబుల, సంతోష్, గంటారామ్, వాణి గడ్డం, డాక్టర్స్ ద్వారకనాథ్ రెడ్డి, డాక్టర్ మధులిక ఆరుట్ల న్యూట్రిషన్, డాక్టర్ రచన రెడ్డి డెంటిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**- దోమల వల్ల ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తమై ఉండాలి**

**- లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :దోమల వలన వివిధ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, డివిజన్ పరిధిలో దోమల సమస్య తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు శుక్రవారం లింగోజిగూడ డివిజన్ వార్డ్ కార్యాలయంలో ఎంటమాలజీ విభాగం ఎస్ ఈ మాధవ్ రెడ్డి , ఏ ఈ మన్నమ్మ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.డివిజన్ పరిధిలోని అనేక కాలనీలలో ప్రజలు దోమల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎంటమాలజీ విభాగానికి కొన్ని ముఖ్య సూచనలు చేశారు. వెంటనే 3 రోజుల పాటు ప్రత్యేక దోమల నిర్మూలన డ్రైవ్ చేపట్టాలి.సరోర్నగర్ చెరువు లో ఉన్న గుర్రపుడేక, చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త,చెదరని తొలగించాలి. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టాలి.ప్రజలకు దోమల బెడద లేకుండా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు ఇళ్ల పరిసరాలు నిరంతరం శుభ్రంగా ఉంచాలి. నీరు నిల్వ ఉండే పరిస్థితులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంటమాలజీ విభాగం అధికారులు రెండు%-%మూడు రోజులు ప్రత్యేక డ్రైవ్ నిర్వయిస్తారు అని తెలిపారు. సరూర్ నగర్ చెరువులో దోమల బెడద లేకుండా డ్రోన్ ద్వారా పిచికారి చేసినట్లు ఎంటమాలజీ ఏ ఈ మనమ్మ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి ఆహ్వానాల వెల్లువ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కు ఆహ్వానాల వెల్లువెత్తాయి. శుక్రవారం నియోజకవర్గం ప్రజలు పలు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పలు ఆహ్వానాలకు విచ్చేసి ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

## టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి షబనా నాబ్ మైభు పటేల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మామిడి పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి షబానా నాజ్ మైభు పటేల్ అన్నారు. మండల పరిధిలోని మామిడి పల్లి గ్రామంలో భాగంగా ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా జోరుగా నిర్వహించారు వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్ ఇవన్నీ నాకు అత్యంత ప్రాధాన్యమైనవని, కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, గ్రామంలో ఉన్న సమస్యలను దగ్గరగా చూసి, గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వతమైన పరిష్కారాలు చూపడానికి నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని, చిన్న గ్రామాన్ని గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి, ప్రతి ఇంటికి తాగునీరు నిరంతరాయంగా అందాలి, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రంగా వీధులు వెలుగులతో నిండాలి, ఇవన్నీ గ్రామ అభివృద్ధికి పునాది ఆయన పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాలు, అవకాశాలు అవసరమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలని, వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ, ఆదరణ తప్పనిసరి. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నేరుగా అర్హులైన ప్రతి ఇంటికి చేరేలా పారదర్శక పాలనను అందిస్తానని, గ్రామం మొత్తం శుభ్రత,శాంతి,సౌహార్దతతో నిండిపోయేలా ప్రతి చర్య తీసుకోవడానికి నేను కట్టుబడి ఉన్నానని, మామిడి పల్లి గ్రామం అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలంటే ప్రజల సహకారం,విశ్వాసం, ఆశీర్వాదం చాలా అవసరమని, నా సేవను అంగీకరించి నాకు మద్దతు ఇస్తే, ఈ గ్రామాన్ని ప్రతి ఒక్కరు గర్వపడే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా శక్తి, సమయం, కృషి అంతా వెచ్చిస్తానని అన్నారు. మన గ్రామ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనందరం కలిసి మన గ్రామన్ని అభివృద్ధి కొత్త దిశను ఇవ్వగలమని, మార్పు కాదు, శాశ్వత అభివృద్ధి అవసరం అదే నా సంకల్పం అని అన్నారు. మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి షబానా నాజ్ మైభు పటేల్ ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈయొక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దాడికి పాల్పడిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి....



## సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీఓకి వినతి.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

గ్రామపంచాయతీ కార్మికుడి పై దాడికి చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ఎంపీఓ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేస్తారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మద్దూరు మండల కమిటీ గౌరవాధ్యక్షులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ మద్దూరు గ్రామపంచాయతీలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న భోజు బాలేష్ శుక్రవారం గ్రామపంచాయతీ ఓడ్చి గ్రామపంచాయతీ ముందు వాటర్ పడుతుండగా మద్దూరు గ్రామానికి చెందిన బూర్గు భానుచందర్ అనే హెూంగార్డు కార్మికుని వద్దకు వచ్చి వాటర్ పైపు ఇవ్వమని బాలేష్ ని కోరగా నీళ్లు పట్టినాక ఇస్తా అని చెప్పడంతో పైపు ఇవ్వవా నీ బతుకెంత అంటూ అతనిపై చేయి చేసుకొని దాడి చేస్తుండగా పక్కనే పనిచేస్తున్న మరో కార్మికుడు వెళ్లి ఆపగా అతనిపై కూడా దాడి చేసి కొట్టాడని అన్నారు. చాలీచాలని జీతాలతో పని చేస్తున్న సిబ్బందిపై దాడి చేయడం కార్మికులపై వివక్ష చూపడానికి నిదర్శనమని గతంలో కూడా అనేక గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడులు జరిగాయని అన్నారు. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే దాడి చేసిన వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరా. లేని యెడల అన్ని గ్రామ పంచాయతీల కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎండి షఫీ, యూనియన్ మండల అధ్యక్షులు మహేందర్, అల్ద రమేష్, వేల్పుల విజయ్ కుమార్, పరుశరాములు, రఘు, బాలేష్, తిరుపతి, నరసయ్య, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయం.....

**మద్దూరు/మేజర్ న్యూస్.....**



స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాసర్ల రేణుక కనకరాజు కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అన్నారు. 10 ఏళ్లలో కెసిఆర్ తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్తే రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఆదం చేసిందని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లు గా గెలిపించి గ్రామాలను అభివృద్ధి పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ జీడీ కంటి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నంద శ్రీనివాస్, నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, దండు సోమన్న, రోండ్ల సత్యనారాయణ రెడ్డి, బెడద కుమారస్వామి, మానేపల్లి ప్రభాకర్, పాకాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జీనియస్ స్కూల్ కు రాష్ట్ర స్థాయి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

బ్రెయిన్ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్ వారు ఈ రోజు హైదరాబాద్ హైటెక్స్ లో నిర్వహించిన ఎడ్యుకేషన్ మరియు ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో - 2025 (\Education and Training Resources Tech Expo- 2025) కార్యక్రమం లో బెస్ట్ అకాడమిక్ ఎక్సలెన్స్ మరియు బెస్ట్ ఎమర్జెంట్ స్కూల్ గా 2025- 26 విద్యా సంవత్సరానికి రాష్ట్ర స్థాయి స్కూల్ ఎక్సలెన్స్ అవార్డ్ ను జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలోని టాప్ 20 అత్యుత్తమ స్థాయి పాఠశాలలో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నిలబడి ఈ అవార్డును గెలుపొందిందిఈ అవార్డ్ ను బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ బ్రహ్మం కాకాని గారి నుండి జీనియస్ స్కూల్ తరుపున పాఠశాల కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి,మరియు ప్రిన్సిపాల్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# మల్గి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని మల్గి గ్రామ బీఆర్ఎస్ బలపర్చిన తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన బడక బసమ్మ గుండప్ప తెలిపారు. ఈ సందర్భంగా మూడో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు మల్గి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని , అందుకు తనను గెలిపిస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బడక రాజు , బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధారెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు చెన్ను బేగం ముజామిల్ , మైనార్టీ నాయకులు అఖిల్ మియా, షకీల్, యువజన నాయకులు సంగమేష్ , గోపాల్, సంజు పండిత్, నవీన్, సిద్దు , శ్రీకాంత్, మారుతి, మహేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పైప్లైన్ లీకేజీ రెండు రోజులుగా నీరు వృధా

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో గత రెండు రోజులుగా లోకల్ వాటర్ పైప్ లైన్ లీకేజీ కారణంగా నీరు వృధాగా పోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మార్కెట్ రోడ్డు కు వెళ్లే మార్గంలో పైప్ లైన్ లీకై గత రెండు రోజులుగా నీరు సీసీ రోడ్డుపై చేరి వృధాగా పోతుందని స్థానికులు వాపోతున్నారు. కనీసం అటువైపుగా పట్టించుకునే నాధుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ నుంచి మున్సిపల్ గా మారిన సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రత్యేక అధికారుల జాడ లేకుండా పోయిందని ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి నీటి వృధా అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

